క్లుప్తంగా

క్రీడలతో మానసిక ఉల్లాసం



మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆలేరురూరల్ : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 71వ సీనియర్ బాలికల కబడ్డీ క్రీడాకారుల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడలశాఖ అధికారి ధనుంజయ్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, జోసఫ్, పూల నాగయ్య, నరేష్, చంద్రకుమార్, సందీప్, శ్రావణ్, అనిల్, రజిత, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంతోనే సామాజిక న్యాయం

భువనగిరిటౌన్ : రాజ్యాంగంతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఆదివారం స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పుస్తకాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగరం శంకర్, భాస్కర్ నాయక్, గ్యాస్ చిన్న,నీలం నర్సింహ పాల్గొన్నారు.

సభలను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్: చౌటుప్పల్‌లో ఈ నెల15,16, 17 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని బంజారాహిల్స్ కాలనీలో ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాటూరి బాలరాజ్ గౌడ్ , కల్లూరు మల్లేశం, మాయ కృష్ణ, కల్లూరి నాగమణి , సిలివేరు ఎల్లయ్య , అంజయ్య , కొండ అశోక్ , మహేందర్, భాస్కర్ , డానియెల్ , లలిత , కిరణ్, శ్రవణ్ పాల్గొన్నారు.

రామన్నపేట : చౌటుప్పల్‌లో ఈ నెల 15న నిర్వహించనున్న సీపీఎం జనజాతర సభను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. ఆదివారం మండలంలోని మునిపంపుల, దుబ్బాక గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొల్పునూరి శ్రీనివాస్, నోముల ప్రసాద్, గుండాల ప్రసాద్, గంటెపాక శివకుమార్, తాళ్లపల్లి జితేందర్, శ్రీనివాస్, గట్టు మహేష్, పోగుల ఉపేందర్ పాల్గొన్నారు.

మాలలు ఆత్మగౌరవం కోసం ఉద్యమించాలి

చౌటుప్పల్ రూరల్: మాలలు తమ ఆత్మగౌరవ కోసం ఉద్యమించాలని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు శేపూరి నర్సింహ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మాలల సింహ గర్జనకు వెళ్తున్న వారికి మండలంలోని కొయ్యలగూడెం గ్రామం వద్ద జాతీయ రహదారిపై ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకుడు హస్సేన్, ఎడ్ల లింగస్వామి, నాగరాజు, రమేష్, రాములు, కట్ట శంకరయ్య, నర్సింహ పాల్గొన్నారు.

గ్రంథాలయ వార్షికోత్సవం

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాఘవాపురం గ్రామంలోని రాఘవాభారతి గ్రంథాలయ వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఉద్యోగులను సన్మానించారు. రాఘవాభారతి గ్రంథాలయం అధ్యక్షుడు వంగాల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గాయకురాలు నిర్మలక్క, దొండ పురుషోత్తమరెడ్డి, కార్యదర్శి కాటం నరేష్, ఉపాధ్యక్షులు శ్రవన్‌కుమార్ గౌడ్, కొంపెల్లి వెంకట్, గోపయ్య చారి, సిద్దిక్, తిరుమలేష్, నయీం, మహేష్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులను ఒకే కులంగా పరిగణించాలి

రామన్నపేట : కంసాలి, వడ్ల, కంచరి, కమ్మరి, శిల్పిలను ఒకే కులంగా పరిగణించాలని విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన స్వర్ణకారసంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో విశ్వబ్రాహ్మణులను వేర్వేరు కులాల వారీగా నమోదు చేయడంతో ప్రభుత్వ పథకాల ఎంపికలో నష్టం కలుగుతుందన్నారు. సమావేశంలో కే.శ్రీనివాసాచారి, ఆకవరం శ్రీనివాసాచారి, చొల్లేటి చంద్రశేఖరాచారి, ప్రభాకరాచారి, భిక్షమాచారి, పి.ఉపేంద్రాచారి, వెంకట్‌చారి, ఉదయ్‌చారి, సైదుల్‌చారి, నరేష్‌చారి, శ్రీకాంతాచారి, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు

రామన్నపేట : సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును ఆపాలని కోరుతూ బీజేపీ నాయకులు ఆదివారం కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో పార్టీ మండలఅధ్యక్షుడు పల్లపుదుర్గయ్య, మిర్యాల రాజ్‌కుమార్, భాషకర్ల నరేందర్‌రెడ్డి, రాపోలు రమేష్, రావుల నరేష్ పాల్గొన్నారు.

ఎన్నాళ్లీ కంకర కష్టాలు

- నిలిచిన కాశగూడెం – మల్లగూడెం బీటీరోడ్డు పనులు
- రెండేళ్లుగా కంకర రోడ్డుకే పరిమితం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



కంకర పరిచి వదిలేసిన కాశగూడెం - మల్లగూడెం రోడ్డు

రాజాపేట : మండలంలోని కాశగూడెం – మల్లగూడెం గ్రామం వరకు సుమారు రెండు కిలో మీటర్ల బీటీ రోడ్డు పనులు ప్రారంభమై రెండేళ్లవుతున్నా నేటికీ పూర్తికాలేదు. గత ప్రభుత్వం కాశగూడెం – మల్లగూడెం గ్రామం వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు 2022 సంవత్సరం మే నెలలో రూ.1.20కోట్లు విడుదల చేసింది. రోడ్డు పనులను దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ 2022 జూన్ చివరి వారంలో పనులు ప్రారంభించారు. కాగా బిల్లుల సకాలంలో రాకపోవడంతో కంకర పోసి మిగతా పనులు ఆపేశారు. దీంతో మార్గంలో ప్రయాణించాలంటే వాహనదారులు జంకుతున్నారు. దాదాపు రెండు సంవత్సరాలుగా కంకర రోడ్డుపై ప్రయాణాలు కొనసాగుతున్నా అధికారులు స్పందించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

ప్రజలకు తప్పని ఇబ్బందులు

మండలంలోని మల్లగూడెం గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేదు. నిత్యం గ్రామంలోని రైతులు, ప్రజలు, విద్యార్థులు మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామానికి రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో బస్సులు, ఆటోలతో పాటు అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనం కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్రవాహనాలు, కాలినడకన మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. రెండు కిలోమీటర్ల వరకు కంకర పరిచి వదిలేయడంతో కంకర రోడ్డుపై ప్రయాణించలేక నానా ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక గ్రామానికి పుట్టగూడెం వైపు నుంచి ఉన్న రోడ్డు మట్టిరోడ్డు కావడంతో వర్షకాలం వచ్చిందంటే చిత్తడిగా మారుతోందని దీంతో మండల కేంద్రానికి చేరుకోవడానికి నానా ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు పనులకు సంబంధించిన బిల్లులు మంజూరు చేయడంతో పాటు అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి



మా గ్రామానికి సరైన రోడ్డు మార్గం లేక ఇబ్బందులు పడుతున్నాం. గ్రామానికి బీటీ రోడ్డు వేస్తామని కంకర పరిచి వదిలేశారు. రెండేళ్లవుతున్న రోడ్డు పనులు పూర్తి కాలేదు. వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వెళ్లేందుకు నానా ఇబ్బందులు పరడుతున్నాం. ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయించాలని కోరుతున్నాం.

– పసుపుల శివరాములు, మల్లగూడెం

ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక బస్సులు రావడం లేదు. మండల కేంద్రానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. రెండేళ్ల క్రితం మా గ్రామానికి వచ్చే రోడ్డుపై కంకర పోసి వదిలేశారు. ఇప్పటికీ ఆ పనులు పూర్తి కాలేదు. ఎవరూ మా సమస్యను పరిష్కరించడం లేదు.

– మందాల ఊర్మిల, మల్లగూడెం

వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

భువనగిరి : పట్టణంలోని శ్రీ పచ్చలకట్టసోమేశ్వరాలయంలో కార్తీక మాసం అమావాస్య సందర్భంగా ఆదివారం చెన్నమహేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ రాజు, మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, ఈరపాక నర్సింహ,అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో..

పట్టణంలోని గంజ్ మార్కెట్ యార్డులో శనివారం రాత్రి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వరూప, చీకటిమల్ల రాములు, ఎస్‌వీడీ నాగేశ్వర్‌రావు గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వెంకేటేశ్వర్లు, మాయ దశరథ, కౌన్సిలర్ చెన్నస్వాతి మహేష్, తంగళ్లపల్లి వాణి రవికుమార్ పాల్గొన్నారు.



పచ్చలకట్టసోమేశ్వరాలయంలో పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు



గంజ్‌మార్కెట్ యార్డులో జరిగిన అయ్యప్పస్వామి మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

భువనగిరి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేశం అన్నారు. ఆదివారం బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు చీర్క సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి 11నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు హామీలను అమలు చేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు వినోద్‌కుమార్, మాటూరి అనిల్, శ్రీనివాస్, ఆంజనేయులు, వెంకట్, మహేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



బైకు ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

కానిస్టేబుల్ కిష్టయ్యకు ఘన నివాళి



భువనగిరిటౌన్ : కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ నాయకులు

భువనగిరిటౌన్ : తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతిని ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద కిష్టయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుక్కదుగు సోమయ్య, సాదు విజయ్ కుమార్, మాటూరి అశోక్, గద్దె నర్సింహ, ఎనబోయిన జంగీర్, ఉడుత భాస్కర్, బీసుకుంట్ల సత్యనారాయణ, కుక్కదుగు పద్మ, బోయిని బాలరాజ్, పిట్టల రాములు, బొబ్బిలి ఉమా మహేశ్వర్ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం పోలీస్ కిష్టయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్‌చార్జ్ చామకూ ర నారాయణ, మండల నాయకులు కల్వల నర్సయ్య, బండారి కనకయ్య, శ్రీను, క ల్వ ల సత్తయ్య, తవిటి రాములు, సంతు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పోలీస్ కృష్ణయ్య వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం మండల అధ్యక్షుడు నాగారపు రమేష్, రాష్ట్ర నాయకుడు పోతరబోయిన సత్యనారాయణ, యాట రాజు, కాదరి లక్ష్మయ్య, బండారు యాకన్న, సొప్పరి రాజు, నల్ల లక్ష్మి, యాదమ్మ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కానిస్టేబుల్ కిష్టయ్య వర్ధంతిని ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు భువనగిరి ఎల్లయ్య, రేగుల బిక్షపతి, మానెగల్ల విక్రమ్, చొప్పరి మొగులయ్య, దాసరి నాగరజు, నర్సింగరావు, దాసరి నరేష్ తదితరులు ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు శెట్టి శ్రీనివాస్, పోచంపల్లి అధ్యక్షుడు బస్వయ్య, సహదేవ్, చెక్క బస్వరాజ్, గుండ్ల భాస్కర్, అంజయ్య, వనం అశోక్, పాండు, రాందాస్, జినుకల యాదగిరి, జినుకల కుమార్, జయసూర్య, భాష, చెక్క రమేశ్, వనం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మోత్కూరు : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన, పరుగు పందెం పోటీలను నిర్వహించారు. కార్యక్రమాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, స్పెషల్ ఆఫీసర్ బి.యాదయ్య, తహసీల్దార్ డి.రామ్‌ప్రసాద్, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఆత్మకూరు(ఎం) ఎంఈఓ కె.మాధవరెడ్డి, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ దబ్బెటి శైలజ, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు అరవిందరాయుడు, ఉపాధ్యాయులు అశోక్, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం విద్యార్థులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహదేవరెడ్డి, కొరటికల్ హెచ్‌ఎం డీ వెంకన్న, ఉపాధ్యాయులు కృష్ణ, కిరణ్ పాల్గొన్నారు.

బీబీనగర్: ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం బీబీనగర్ గురుకుల బీసీ పాఠశాలలో విద్యార్థినులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ సురేష్, ప్రిన్సిపల్ మాధవి పాల్గొన్నారు.

మోటకొండూర్: ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లోభాగంగా మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో ఆదివారం విద్యార్థులకు పునరుత్పాదక ఇంధన వనరులు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాస రాజశేఖర్ రెడ్డి, ఎండీ ఫరూక్, కట్కూరి రమేష్, సత్తిరెడ్డి, నరేందర్ పాల్గొన్నారు.



మోత్కూరు : వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

రాజాపేట : ప్రజా పాలన– ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కేంద్రంలో ఆదివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, ఎంఈఓ చందా రమేష్, ఆర్ఐ రమేష్, ఇన్విజిలేటర్ గౌటె బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సబిత , ఉపాధ్యాయులు రామచంద్రయ్య ,నరేందర్, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రజాపాలన– ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోటీల్లో జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఎస్.ఐశ్వర్య, బి.అలేఖ్య, రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన సాత్వికలు విజేతలుగా నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వ్యాసర చనన పోటీలను తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ బి.యాకుబ్ నాయక్, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, రిసోర్స్‌పర్సన్లు పి.హరికిషన్, శ్రీనివాసాచారి, సుమన్ పర్యవేక్షించారు.

వలిగొండ : ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశం పై విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాథ రావు, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, ఎంఈఓ భాస్కర్, ఉపాధ్యాయులు మల్లేశం, జి లాని, లింగయ్య, మహేశ్వర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.



బొమ్మలరామారం : ప్రశంస పత్రాలను అందజేస్తున్న డీఈఓ సత్యనారాయణ

బొమ్మలరామారం : ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డీఈఓ సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు ప్రశంసపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రోజారాణి,హెడ్మాస్టర్ వరలక్ష్మి,జగన్, మంజుల, జ్యోతి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు 2కే రన్ నిర్వహించారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను తహసీల్దార్ హరికృష్ణ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, ఎంఆర్ఐ సుధాకర్‌రావు, ఉపాధ్యాయులు వెంకటయ్య, శోభ, శ్రీనివాస్, ట్రినిటీ హైస్కూల్ చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల పాల్గొన్నారు.



రామన్నపేట: వ్యాసరచన పోటీలను పర్యవేక్షిస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ



చౌటుప్పల్ : ప్రశంస పత్రాలను అందజేస్తున్న తహసీల్దార్ హరికృష్ణ



రాజాపేట : ప్రశంస పత్రాలతో విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 2006–07 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడిగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవరకొండ అశోక్, ఏలే ఉమాశంకర్, శ్రీనివాస్, దేవరకొండ దయాకర్, పూర్వ విద్యార్థులు రజని, లలిత, శోభ, శ్రీలత, శ్రీవాణి, కవిత, జాన్సీ, సౌజన్య, స్వాతి, శ్వేత, తేజ, లక్ష్మి, భవానీ, నాజియా, సరిత పాల్గొన్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

భువనగిరిటౌన్ : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 2,7,11,13 వార్డుల్లో ఆదివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, కమిషనర్ రామాంజులరెడ్డి ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో 13, 2వ వార్డుల్లోని వీధులను శుభ్రం చేశారు. రోడ్ల వెంట ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, కమీషనర్ వెంకటేశ్వరనాయక్, కౌన్సిలర్ కొంగరి కృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఆదిత్య, శానిటేషన్ ఇనిస్పెక్టర్ సయ్యద్ ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

బీటీరోడ్డు పనులు ప్రారంభం



జరుగుతున్న బీటీ రోడ్డు పనులు

సాక్షి ఎఫెక్ట్..

మోత్కూరు : మోత్కూరు–రాజన్నగూడెం గ్రామాల మధ్య నిలిచిన రోడ్డు నిర్మాణ పనులపై ఇటీవల సాక్షి దినపత్రికలో బాబోయే ఇదేం రోడ్డు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆదివారం బీటీరోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. రాజన్నగూడెం వద్ద బీటీ రోడ్డు నిర్మాణం పనులను ఆర్‌అండ్‌బీ డీఈ సురేందర్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు. త్వరితగతిన బీటీ రోడ్డు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఏఈ మెంట స్వామి ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు

రామన్నపేట : మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీకమాసం పురస్కరించుకుని వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై వాసవీమాత చిత్రపటం, ఉసిరిచెట్టు వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, బత్తుల క్రిష్ణ గౌడ్, గోదాసు పృథ్వీరాజ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొంపల్లి విజయానందం, రామిని రమేష్, సుదేష్, ఉప్పు ప్రకాష్, దోగిపర్తి సుభాస్, వెంకన్న, తమ్మిశెట్టి సందీప్, నాగభూషణం, మధు, నర్సయ్య, వేణు, రాధాకిషన్, శ్రీనివాస్, నీల యాదగిరి, రాంబాబు, రాజేందర్, కిషన్ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో ఈనెల 6న ఆవిష్కరించనున్న జ్యోతిబాపూలే, మాజీ జెడ్పీటీసీ కొంగరి భాస్కర్ విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆదివారం కౌన్సిలర్ కొంగరి కృష్ణ, మాజీ సర్పంచ్ దారెడ్డి మల్లారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాలచంద్రం, కొండమడుగు ఎల్లమ్మమైసయ్య, విగ్రహ ప్రతిష్టాపనకమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు, చైర్మన్ కొండమడుగు ఎల్లస్వామి, రాజిరెడ్డి, నరేందర్, కె. భీమయ్య, కృష్ణస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, ఐలయ్య, కారింగ్ శ్రీను, కృష్ణ, మల్లయ్య పాల్గొన్నారు.

జిలుకర స్వామికి సన్మానం

మోత్కూరు : హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన జిలుకర స్వామి ఇటీవల డాక్టరేట్ పొందాడు. ఆదివారం పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఆయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, లింగాల అశోక్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బింగి భిక్షపతికి..

తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడిగా బింగి భిక్షపతి ఎన్నికయ్యాడు. ఆదివారం మున్సిపాలిటీ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిరందాస్ ధనుంజయ, రాపోలు వీర మోహన్, సుంచు నాగభూషణం, సత్యనారాయణ, పసునూరి యాదయ్య, రమేష్ పాల్గొన్నారు.

నరేంద్రచారికి..

భువనగిరి : భువనగిరి పట్టణ విశ్వకర్మ వడ్రంగి పారిశ్రామిక సంఘం నూతన అధ్యక్షుడిగా నరేంద్రచారి ఎన్నికయ్యారు. జర్నలిస్టులు ఉపేంద్రచారి, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సత్యనారాయణ, కూరెళ్ల మల్లేశం,నర్సింహ చారి, జ్ఞానేశ్వర చారి, కనకచారి, సాయి తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

విద్యార్థిని ప్రణీతకు అభినందన

చౌటుప్పల్ రూరల్: గత నెల 27న జిల్లా కేంద్రంలో జరిగిన అండర్–17 జిల్లా స్థాయి పుట్‌బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన చౌటుప్పల్ మండలం చిన్నకొండూర్ జెడ్పీహెచ్‌ఎస్ లో 7వ తరగతి చదువుతున్న మందోళ్ళగూడెం గ్రామానికి చెందిన మల్లెబోయిన ప్రణీత రాష్ట్ర స్థాయి పుట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఎంపికైన విద్యార్థిని ప్రణీత ను ఆదివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోయ యాదగిరిరెడ్డి అభినందించి సన్మానించారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

రామన్నపేట : పట్టణ కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ మండల మహా సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షుడిగా బాసరాజు యాదగిరి, ప్రధానకార్యదర్శిగా మంకాల కుమారస్వామిని, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా కొలను లలిత, ఉపాధ్యక్షుడిగా నీలం శేఖర్, కోశాధికారిగా కర్నె త్రివేణిప్రసాద్, కార్యదర్శులుగా కట్ట కృష్ణయ్య, రామకృష్ణ, మధుబాబు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా శ్రీనివాస్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్, సిలువేరు అనిల్‌కుమార్, మట్టారెడ్డి, కృపాకర్‌రెడ్డి, ఆనందరావు, జగదీష్, జహంగీర్, వెంకటేష్, కృష్ణయ్య పాల్గొన్నారు.

బాలమల్లేష్ మృతి తీరని లోటు

యాదగిరిగుట్ట: సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నక్కా బాలమల్లేష్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, చెక్క వెంకటేష్ అన్నారు. బాల మల్లేష్ మృతికి సంతాపంగా పట్టణ కేంద్రంలో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు శ్రీదర్, కల్లెపల్లి మహేందర్, మహేందర్, పెంటయ్య తదితరులున్నారు.